# సింగిల్ పేజీ కథలు

## మేడమ్

ఆరో కో-ఎడ్యుకేషన్ డిగ్రీ కాలేజ్. స్టూడెం స్లో ఎక్కువశాతం సినిమాలకూ, షికార్లకూ పోతూ బడ్డ అమ్మాయిలందర్నీ ఏడిపించేవాళ్ళే. లెక్చరర్లయి క్లాస్‌కె ళ్లాలంటేనే గజగజ వణికిపోతూంటారు. ఇది ర సేన్గా జరిగేదే.

ఇదిలా ఉండగా స్టూడెంట్స్‌కి ఎంజాయ్ ంట్, లెక్చరర్లందరికీ, ప్రిన్సిపాల్‌తో సహా ప్రాబ్లెమ్స్‌నీ చ్చిపె ట్టేసే ఘడియలు రానేవచ్చాయ్. కారణం లె రర్‌గా కొత్తగా అపాయింట్ అయిన మేడమ్ సూర్యకళ ాయి నింగ్ రిపోర్ట్ ఇవ్వడానికి మరోగంటలో రానుండ లేడీ అని కూడా చూడకుండా కుర్రకారం అస భ్యకరమైన పదజాలంతో అందరమ్మాయిల్నీ ఏ పిస్తున్నట్లే సూర్యకళని కూడా ఆటపట్టించ గారు. రోజులిలా గడిచిపోతున్నాయ్. అవన్నీ ప నట్లు తనపనేదో తాను చేసుకుపోతోందామె.

''చూడండి మేడమ్! ఈ కాలేజ్ స్టూడెంట్స్ బిహేవియర్ ఎలాంటిదో చూస్తున రుగా! మీరేం పట్టించుకోకండి'' సీనియర్ లె రర్ సోమయాజులు తనవంతు బాధ్యత చెప్పాడు.

''కనీసం మీకు తోడుగా మరో మేడ అయినా లేరు ఈ కాలేజ్‌లో. ఆ బడుద్ధాయి మన బోధలన్నీ చెవినబడితేగా! బంగారంలాం భవిష్యత్‌ను చేజేతులా నాశనం చేసుకుంట న్నారు. ఆ తర్వాత అడుక్కుతింటారు వెధవలు కోపంగా, కసిగా, శపించినట్లుగా అన్నారు తెలు లెక్చరర్ లక్ష్మణాచార్యులు.

''అడుక్కుంటే మాత్రం వీళ్ల ముఖం చూ ముష్టి వేయాలని ఎవరికైనా అన్పిస్తుందా?'' వం పాడారు లెక్చరర్ బాలగంగాధర్.

''పాపం మేడమ్ ఎక్కడో రాజమండ్రి నుం వచ్చారు. ఇంక మొదలయ్యాయి కష్టాలు'' బాధ డ్డాడు అటెండర్ శ్రీను.

''చూడండి మేడమ్! వాళ్ళు కుర్రకార ఎంతకైనా తెగిస్తారు. వాళ్లకి భవిష్యత్ గురించి ఆలోచనేలేదు. మేమంతా ఇన్నాళ్ళూ శతవిధాలు చెప్పిచూశాం. మా ప్రయత్నాలన్నీ లం అయ్యాయి. దినదినగండం దీర్ఘాయుష్షు అన్న ంది మన పని. రోజురోజుకీ వీళ్ళ ఆగడాలు మరీ మి మీరి పోతున్నాయి. ఎలాగో ఏంటో?'' అంటూ త ట్టు కూర్చున్నారు ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ.

''డోంట్‌వర్రీ! పరిస్థితులన్నీ చక్కబడత ు'' అంటూ పెదాలపై విరిసిన చిరునవ్వుతో సు ్యకళ అక్కడ్నుంచి వెళ్లిపోయారు..

స్టూడెంట్స్ అంతా రెచ్చగొట్టడంతో..

''మేడమ్! నేనెలా ఉన్నానో చెప్పండి'' చనువుగా, ధైర్యంగా అడిగేశాడు రాకేష్.

''నీకేం? బాగానే ఉన్నావు'' చెప్పింది మేడమ్.

''నిజంగా బావున్నానా?'' రెట్టించాడు రాకేష్.

''నీకేమయ్యా! నిక్షేపంలా ఉన్నావు. అందం, చదువూ రెండూ వున్నాయి నీలో'' ప్రోత్సహిస్తున్నట్లుగా అంది మేడమ్.

''మరింకేం? ఐ లవ్ యూ అని చెప్పండి'' సిలిదీశాడు రాకేష్.

''ఐ లవ్ యూ అని చెప్పాల్సిందే'' అంటూ తుంటరి గ్యాంగ్ అంతా పట్టుబట్టారు. మేడమ్ సూర్యకళ మాత్రం ఏ మాత్రం కంగారుపడకుండా

''బట్ వన్ కండిషన్'' అంది సీరియస్‌గా.



కాసేపక్కడ నిశ్శబ్దం ఆవరించింది.

''చెప్పండి ఆ కండిషనేంటో?'' అడిగాడు రాకేష్.

''ఎవరైతే రాత్రింబవళ్ళు కష్టపడి చదివి మంచిమార్కులు సాధిస్తారో అలాంటివాళ్లకు నేను ముద్దిస్తూ మరీ ఐ లవ్ యూ చెప్తాను'' స్టూడెంట్స్ అందరి ముందూ చెప్పింది మేడమ్.

ఈ విషయం తెలిసి లెక్చరర్లంతా ముక్కున వేలేసుకున్నారు.

★ ★ ★

రాత్రింబవళ్ళు కష్టపడి చదవడం వల్ల వాళ్లందరికీ మంచిమార్కులు రావడమే కాదు. వాళ్ల ప్రవర్తనలో కూడా రావలసినంత మార్పు వచ్చేసింది.

స్టూడెంట్స్ అంతా ఒక్కొక్కరూ రావడం, సారీ చెప్పి ఆమెకి పాదాభివందనం చేయడంతో మేడమ్ కళ్ళు చెమ్మగిల్లాయి.

స్టూడెంట్స్ అందర్నీ పేరుపేరునా పిలిచి-

''ఐ లవ్ యూ మైడియర్ స్టూడెంట్'' అంటూ నొసటిపై ముద్దిస్తూ ''బెస్టాఫ్ లక్'' అని చెప్పడంతో వాళ్లంతా కృతజ్ఞతా పూర్వకంగా తలదించుకున్నారు. ఆరోజునించీ స్టాఫంతా ధైర్యంగానూ, గర్వంగానూ తలెత్తుకు తిరగసాగారు మేడమ్ సూర్యకళని ఎంతగానో అభినందిస్తూ.

-కొడుకుల సూర్యసుబ్రహ్మణ్యం

(జగిత్యాల)

## తర్వాతేమిటి?

ఆరోజు లేస్తూనే విన్నాను మా వెనకింట్లో ఉంటున్న ముసలాయన రాత్రి పోయినట్లు. ఓ సారి 'అరె పాపం!' అనుకుని నా దినచర్యలో పడిపోయాను. ఆ రోజు ఆదివారం కావడంతో తీరుబడిగా కాఫీ, టిఫిన్లు కానిచ్చి పేపరు చూస్తూ పదకొండు గంటల వరకూ గడిపాను. ఇంతలో శ్రీమతి వచ్చింది భోజనానికి రమ్మంటూ. వంటింట్లోకి వెళ్తుంటే వెనకింటి పెరడు స్పష్టంగా కనబడుతోంది. కొత్త మనుషులు ఆడా, మగా, చాలామంది కన్పిస్తున్నారు. అయితే ఎవరూ ఏడుస్తున్నట్లుగానీ, విచారంగా గానీ కనిపించ లేదు.

''ఏమిటోయ్ వెనకింటి రామయ్య గారు పోయారన్నావు. మరి ఎక్కడా ఎవరూ ఏడుస్తున్నట్లే లేదు. దగ్గర బంధువులింకా రాలేదా ఏం'' అని శ్రీమతినడిగాను.

''ఆఁ ఎనభై ఏళ్ళ ముసలాయన పోతే ఎవరు ఏడుస్తారు? పోయిందే చాలనుకుంటారు. చాకిరీ తప్పిందని. దగ్గరివాళ్ళు రాకేం? నలుగురు కొడుకులు, కోడళ్ళు పిల్లల్తో సహా వచ్చారు. ఆడపిల్లలే దూరంగా ఉన్నారట. గంటలో గడియకో దిగుతారువాళ్ళు. ఏడిస్తే వాళ్ళే ఏడవాలిక'' అంటూ నిట్టూర్చింది శ్రీమతి.

శ్రీమతి మాటలు వింటుంటే గుండెలో ఏదో గుచ్చుకున్నట్లుగా అయింది. అంటే వయసు పై బడినంత మాత్రాన తండ్రి మీద కొడుకులకు ప్రేమ ఉండదా? నాలుగేళ్ళ క్రితం నాన్నగారు పోయినప్పుడు నేను దుఃఖం పట్టలేకపోయానే! అన్యమనస్కంగా భోజనం ముగించి గదిలోకి వెళ్లి పడుకున్నాను. శ్రీమతి మాటలే నా చెవుల్లో రింగుమంటూ నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నాయి. ఇంతలో గొల్లున ఏడుపులు విన్పించి చివాలున లేచి బయటికి వచ్చాను. వెనకింటి